


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 14 మే 2025

పేజీలు 8


- కాంగ్రెస్ నేత లక్ష్మీనారాయణ హత్యకేసులో గుమ్మనూరు నారాయణ అరెస్టు
- హత్యకు వాడిన టిప్పర్,కొనుగోలుకు రూ.2 లక్షలు ఇచ్చిన పేకాట నారాయణ
- హత్య తరువాత ముద్దాయి గౌసియాకు రూ.50వేలు, పెద్దయ్యకు రూ.లక్ష ఇచ్చిన నారాయణ
- హత్యకు ముందు నిందితులు నారాయణతో కలిసి పన్నాగం
- రైల్వే టెండర్లు,భూ తగాదాలే హత్యకు కారణమన్న పోలీసులు
- సీరియల్‌గా బయటపడుతున్న హత్య కేసులో ముద్దాయిలు

## హత్య కేసులో

# గుమ్మనూరు హస్తం..?



ముద్దాయి గుమ్మనూరు నారాయణ

**ఆలూరు,మేజర్ న్యూస్ః** ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎంఆర్‌పిఎస్ నాయకులు చిప్పగిరి లక్ష్మి నారాయణ హత్య కేసులో గుంతకల్లు ఎంఎల్‌ఏ మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు పేకాట నారాయణను నిందితుడిగా పేర్కొంటూ ఏఎస్పి హుసేన్ పీరా,డిఎస్పి వెంకట రామయ్యలు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఏఎస్పి హుసేన్‌పీరా,డిఎస్పి వెంకట రామయ్యలు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27వ తేది ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చిప్పగిరి

మిగతా 2లో



గుమ్మనూరు నారాయణను అరెస్టు చూపుతున్న ఏఎస్పి హుసేన్‌పీరా, డిఎస్పి వెంకటరామయ్యలు

## కాలుష్యం పేరుతో

# పరిశ్రమను అడ్డుకునే ప్రయత్నం

- పిఎఫ్‌ఓపి కెమికల్ ఉపయోగిస్తున్నట్లు నిరూపించాలి
- నిరూపించేందుకు 6 నెలల గడువు
- అంత వరకు పిటిఎఫ్‌ఇ ఉత్పత్తి చేపట్టం
- టిజివి శ్రాక్ లిమిటెడ్ కంపెనీ సిఎండి టి.జి.వెంకటేష్



టిజివి శ్రాక్ లిమిటెడ్ కంపెనీ సిఎండిటి.జి.వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కర్నూలు సమీపంలోని గొందిపర్లలో ఉన్న తమ పరిశ్రమలో కాస్టిక్ సోడా, క్లోరో మీథేన్స్ ఉత్పత్తి సామర్థ్యం విస్తరించేందుకు, పిటిఎఫ్ఇ అదనపు ఉత్పత్తి చేసేందుకు టిజివి శ్రాక్ లిమిటెడ్ చేస్తున్న ప్రయత్నాల కారణంగా కాలుష్యం ఏర్పడి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతాయంటో దుష్ప్రచారం చేస్తున్నారని ఆ సంస్థ సిఎండి, మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్ చెప్పారు. మంగళవారం కర్నూలులోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాస్టిక్ సోడ తయారీ సంస్థలు ఏపిలో, తమిళనాడులో 4, కేరళలో 1, ఇతర రాష్ట్రాల్లో 35 వరకు ఉన్నాయని, అక్కడ లేని కాలుష్యం ఇక్కడ ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. మేధావులమని చెప్పుకునే కొందరు కర్నూలుకు వచ్చి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. త్రాగునీటి శుద్ధి కోసం క్లోరిన్‌ను ఉపయోగిస్తున్నారని,దాన్నే తమ సంస్థ తయారు చేస్తుందని ఆయన చెప్పారు. క్లోరిన్‌తో నీటిని శుద్ధి చేసే ముందు కాలుష్య నీటితో కొన్ని వేల మంది అనారోగ్యానికి గురయ్యే వారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తమ సంస్థలో ఉత్పత్తి అయ్యే కాస్టిక్ సోడా, హైడ్రోక్లోరిడ్ ఆసిడ్ వివిధ రకాల ఔషధ మందుల తయారీలో వాడుతున్నారని చెప్పారు. ఈ కెమికల్స్ వాడకుండా ఏ మందులు తయారు కావని ఆయన చెప్పారు.

మిగతా 2లో

## రైతుల మోసకారి

# చంద్రబాబు

- ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా రైతన్నలకు భరోసా ఏది..?
- వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రర్‌రెడ్డి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా ఇంతవరకు రైతుల ఖాతాలో రైతుభరోసా ఎక్కడ అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో

మిగతా 2లో



మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి సురేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా

# చర్యలు తీసుకోవాలి

- వార్తా కథనాల పై వెంటనే స్పందించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీఓలు, ఎంపిడిఓలు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, మున్సిపల్ కమీషనర్లు,

మిగతా 2లో

## వ్యవసాయ రంగంలో

# ఆధునిక సాంకేతికతతో మార్పులు తేవాలి

- రెండు లక్షల ఎకరాల భూములు సాగులోకి తేవాలి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని

మిగతా 2లో




వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

## హత్య కేసులో ముగ్గురు మైనర్లకు

# జైలు శిక్ష



శిక్ష పడ్డ మైనర్లు

**కర్నూలుక్రైం,మేజర్ న్యూస్**

హత్య కేసులో ముగ్గురు మైనర్లకు జైలు శిక్ష పడినట్లు తాలుక సిఐ శ్రీధర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 12న తాలుక పిఎస్ పరిధిలోని భూపాల్ నగర్‌కు చెందిన షేక్ రఫిక్ (30)అనే వ్యక్తి బర్రెలు కాసేందుకు పరిదంపాడు పొలాల్లోకి వెళ్లాడు. అక్కడున్న ముగ్గురు మైనర్ల గొడవ పడగా క్షణికావేశంలో మైనర్లు షేక్ రఫిక్‌ని హత్య చేశారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన తాలుక పోలీసులు అతి తక్కువ సమయంలోనే నింధితులను పట్టుకుని కోర్టులో హాజరు పరచగా వారు మైనర్లు కావడంతో కోర్టు వారిని జువనల్ కోర్టుకు తరలించారు.

సూర్య



# హత్యకేసులో గుమ్మనూరు హస్తం..?

(మొదటి పేజి తరువాయి)

లక్ష్మినారాయణ ను గుంతకల్లు, చిప్పగిరి బ్రిడ్జి దగ్గర కొంతమంది లక్ష్మినారాయణ ప్రయాణిస్తున్న కారును టిప్పర్‌తో ఢీకొట్టించి అనంతరం కారు నుండి బయటకు లాగి తలపై నరకడంతో లక్ష్మి నారాయణ మరణించారు.అయితే లక్ష్మినారాయణ కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు సాంకేతికంగా పరిశీలించి మొదట ముగ్గురు ముద్దాయిలు గౌసియా,రాజేష్,సౌభాగ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా అనంతరం కోర్టువారి ఉత్తర్వుల మేరకు వారిని కస్టడికి తీసుకొని విచారించగా మృతుడు లక్ష్మినారాయణ గుమ్మనూరు నారాయణ అలియాస్ పచ్చారుపల్లి నారాయణను ఎస్సీ,ఎస్టి కేసులు పెడతానని బెదిరించడమేగాక రైల్వే టెండర్‌ల కమీషన్‌లలో తనకు అడ్డు తగులుతున్నాడని భావించి ఎలాగైనా లక్ష్మినారాయణను హత్య చేయాలని బావించి అంతకముందే లక్ష్మినారాయణతో విభేదాలు ఉన్న పెద్దయ్య,రాజేష్, గౌసియాలను కలిసి చిప్పగిరి లక్ష్మినారాయణ హత్యకు కుట్ర పన్నారని కారును ఢీ కొట్టించడానికి టిప్పర్ కొనుగోలుకు 2లక్షలు ఇవ్వడమేగాక లక్ష్మినారాయణను హత్య చేసిన అనంతరం గౌసియా తనకు సెల్‌ఫోన్ నగదు కావాలని అడుగగా 50 వేలు, లక్ష్మినారాయణను చంపిన పెద్దయ్యకు ఖర్చులకు లక్ష రూపాయలు ఇతరుల ద్వారా అందించాడని పోలీసులు తెలిపారు.అలాగే సాంకేతిక విచారణలో ముద్దాయి వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకోవడమేగాక నేరం ముద్దాయి ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.అనంతరం నిందితుడిని ఆలూరు కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.దాడులలో ఎస్సైలు శ్రీనివాసులు,దిలీప్‌కుమార్,చంద్ర పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

**ఆలూరు,గుమ్మనూరులలో టెన్సన్ టెన్సన్ :** మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణను తెల్లవారుజామున గుమ్మనూరులో ఏఎస్పి హుసేన్‌పీరా ఆద్వర్యంలో దాడులు చేసి అదుపులోకి తీసుకొని ఆలూరు స్టేషన్‌కు తరలించారు. అయితే గతంలో పేకాటస్థావరాలపై ఏఎస్పి గౌతమిశాలి కొంతమంది పోలీసులతో దాడులు చేసి నారాయణను అరెస్టు చేయడానికి ప్రయత్నించగా గ్రామంలో అతని అనుచరులు పోలీసులపై దాడులకు పూనుకున్నారు.విషయాన్ని గమనించిన ఏఎస్పి పోలీసులకు సమాచారం ఇవ్వగా భారీ బందోబస్తు రావడంతో నారాయణను అరెస్టు చేశారు.అయితే గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని వేకువ జామున నారాయణను అదుపులోకి తీసుకోవడంతో చిప్పగిరి మండలంలో ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారు.వెంటనే ఉదయం తన అనుచరులు ఆలూరు స్టేషన్‌కు దగ్గరకు రావడంతో ఏమౌతుందో అని ప్రజల్లో ఒకటే టెన్సన్ నెలకొంది.అయితే పోలీసులు రోడ్డుపై ఉన్న నారాయణ అనుచరులను లాఠీలతో పరుగెత్తించారు.ఒకానొక సమయంలో తన అనుచరులు,కుటుంబ సభ్యులు,మహిళలు అంబెద్కర్ సర్కిల్‌లో ధర్నా చేస్తారని ఊహగానాలు రాగా ఏఎస్పి హుసేన్‌పీరా,డిఎస్పి వెంకటరామయ్యలు వారి ఊహగానాలకు తెరదించుతూ గుమ్మనూరు నారాయణను పాత్రికేయుల ముందు ప్రవేశ పెట్టారు.అయితే నారాయణను కేసు నుండి తప్పించడానికి కొందరు రాజకీయ నాయకులు పలు విధాలుగా ప్రయత్నించినట్లు తెలిసింది. అయితే కేసును ఏఎస్పి,డిఎస్పిలు చాలెంజ్‌గా తీసుకొని విచారణ చేస్తుండడంతో వారి ఆటలు కొనసాగలేదని తెలుస్తుంది. కేసును బలహీనపరచాలని ప్రధాన నిందితులను తప్పించాలని కేసును కర్నూలు నుండి అనంతపురంకు బదిలీ చేయాలని చాలా మంది గతంలోధర్నాలు చేయడానికి కూడా ప్రయత్నించారు.కాని కర్నూలు పోలీసులు కేసును చాలెంజ్‌గా తీసుకొని ముద్దాయిలను గుర్తించారని ఇంకా కేసులో ఎవరైనా నిందితులు ఉంటే వారి వివరాలు ఇవ్వాలని మిగిలిన ముద్దాయిలను కూడా త్వరలో కోర్టు ముందు ఉంచుతామని తెలిపారు.

## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

ఈఓఆర్‌డిలు తదితరులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి ఇది కీలకమైన సమయమని, జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. పత్రికల్లో తాగునీటి సమస్యలకు సంబంధించి వచ్చే కథనాలపై వెంటనే స్పందించి వాటిని పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు ఆర్డీఓలు, ఎంపిడిఓలు, గ్రామీణ నీటిసరఫరాశాఖ ఇంజనీర్లు, ఈఓపిఆర్‌డిలు సమీక్ష చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ నిధులను వినియోగించి అవసరమైన వాటికి వెంటనే మరమత్తులు చేయాలన్నారు. ఇంకా నిధులు అవసరమైతే ప్రభుత్వానికి రాయాలని అధికారులకు సూచించారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులను పరిష్కరించారా అని ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లను ప్రశ్నించారు. ఆయా మండలాల్లో తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓలతో మాట్లాడుతూ ఆయా డివిజన్‌లలో నీటి సమస్యలపై ప్రతిరోజు సంబంధిత అధికారులతో సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో నీటి సమస్య గురించి కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతో మార్పులు తేవాలి

(మొదటి పేజి తరువాయి)

పిజిఆర్‌ఎస్ హాలులో వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్ వినియోగంపై గ్రూప్ కన్వీనర్, కో కన్వీనర్, అధికారులు, ఎఫ్ఓలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ, ఎల్‌డిఎం రవీందర్‌కుమార్, ఆర్‌ఆర్‌ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రామకృష్ణారావు, నాబార్డు డిడిఎం, డ్రోన్ నిర్వాహకులు చైతన్య, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ కిసాన్ డ్రోన్స్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడంతో పాటు రైతులకు మెరుగైన ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు గ్రూపులకు కూడా డ్రోన్స్ ఇవ్వడం జరిగిందని జిల్లాలో ఇప్పటి వరకు 40 డ్రోన్స్ వరకు వినియోగించడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అధునాత సాంకేతికత రావడం జరుగుతుందని వాటిని రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. డ్రోగో కృషి 3ప్రో అనే డ్రోన్ సుమారు 9.8లక్షల వరకు ఖర్చవుతుందని అందులో 80శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని ఈ డ్రోన్‌లో ఆటోమేటిక్, మాన్యువల్ పద్ధతి ద్వారా వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఆటోమేటిక్ విధానం ద్వారా రైతుల దగ్గర ఉన్న ఎఫ్ఎంబి కాపీలో ఉన్న రేఖాంశం, అక్షాంశల వివరాలను డ్రోన్‌లో నమోదు చేస్తే మనిషి అవసరం లేకుండా పొలం మొత్తం స్ప్రే చేసే అవకాశం ఉంటుందని అదే విధంగా మాన్యువల్ పద్ధతిలో రిమోట్ కంట్రోల్ ద్వారా పొలం గట్టు మీద నిలబడి కూఆ ఆపరేట్ చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ డ్రోన్‌లో ఉన్న సెన్సార్ ద్వారా గట్టు ఎత్తుల పల్లాలు, విద్యుత్ తీగెలు గుర్తించి స్ప్రే చేసే అవకాశం ఉంటుందన్నారు. నానో యూరియా వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరగడం వల్ల డ్రోన్స్ వినియోగం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్స్‌కు పొలాల దగ్గర చార్జింగ్ పెట్టుకునే అవకాశంతో పాటు డ్రోన్స్ ట్యాంకు సామర్థ్యాన్ని పెంచేలా చూడాలని డ్రోగో నిర్వాహకులను కలెక్టర్ కోరారు. అదే విధంగా ఈ డ్రోన్‌లో ఎటువంటి సాంకేతిక సాయం కోసం టోల్‌ఫ్రీ నెం 9294892948ను సంప్రదించాలన్నారు. నంద్యాల పట్టణం కోవెలకుంట్ల రోడ్ లో ఉన్న డ్రోన్ సర్వీసు సెంటర్ షాపు నెం.14,15 ఆర్‌ఆర్‌ఆర్ రెస్టారెంట్ దగ్గర రైతునగర్‌లో ఉన్న సర్వీస్ సెంటర్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యేని కలిసిన వైసీపీ నాయకులు ముక్కెల్ల గిడ్డయ్య

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డిని హైదరాబాదులోని వారినివాసంలో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం ముక్కెళ్ళకు చెందిన వైసిపి నాయకులు గిడ్డయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేసే నాయకుడికి, కార్యకర్తలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని వారు తెలిపారు. అదేవిధంగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే ప్రతి కార్యకర్తకు వైస్ జగన్ వారి వెంట ఉంటారన్న భరోసాను ఇవ్వడం జరిగిందని ముక్కెల్ల గిడ్డయ్య తెలిపారు.



## కాలుష్యం పేరుతో పరిశ్రమను అడ్డుకునే ప్రయత్నం

(మొదటి పేజి తరువాయి)

విస్తరణలో తాము పిటిఎఫ్ఇ తయారీ కోసం వినియోగించే పిఎఫ్ఓఏ ప్రమాదకరమని దుష్ప్రచారం చేస్తున్నారని, తమ కంపెనీలో దాన్ని వినియోగించుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కెమికల్ దిగుమతి చేసుకునేందుకు, వినియోగించుకునేందుకు వీలు లేకుండా కేంద్రం నిషేధించిందని ఆయన చెప్పారు. నిషేధిత కెమికల్‌ను తామెలా ఉపయోగించుకుంటామని ఆయన ప్రశ్నించారు. అనవసరంగా ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తే పరిశ్రమలు ఎలా వస్తాయని ఆయన నిలదీశారు. 50 సంవత్సరాల క్రితం పేపర్ మిల్లు ప్రారంభించినప్పుడు కాలుష్యం పేరుతో కొన్ని సంస్థలు అడ్డుకునే ప్రయత్నం చేశాయని, మూసేసిన తర్వాత తిరిగి తెరవాలని ఉద్యమం చేశాయని, దీని వల్ల ఎవరికి మంచి జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. 33 సంవత్సరాల క్రితం తమ సంస్థ ఉత్పత్తి ప్రారంభించినప్పుడు కూడా ఇలాంటి ప్రయత్నాలే చేశారని, ఈ ప్రాంతం మీద ప్రేమతోనే ఇక్కడ పరిశ్రమలు ప్రారంభిస్తున్నామని, ఇక్కడ ఉత్పత్తి చేసి వ్యయప్రయాసలతో దూరప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నామని ఆయన చెప్పారు. తమ విస్తరణలో తయారు చేయబోయే పిటిఎఫ్ఇను ఇళ్లలో వాడే పైప్‌లైన్ల తయారీకి ప్రపంచ వ్యాప్తంగా వినియోగిస్తున్నారని ఆయన చెప్పారు. దేశంలో ఇలాంటి పరిశ్రమలు మరో 3 ఉన్నాయన్న ఆయన అక్కడ లేని సమస్య ఇక్కడ ఎందుకొస్తుందని అన్నారు. పిఎఫ్ఓఏ కెమికల్, దాని సంబంధిత లవణాన్ని తాము వినియోగించడం లేదని, అలా కాదని తాము వినియోగిస్తున్నట్లు నిరూపించేందుకు ఆరోపణలు చేసిన వారికి ఆరు నెలల సమయం ఇస్తున్నామని, అంత వరకు ఆ ఉత్పత్తి చేయబోమని ఆయన స్పష్టం చేశారు. తమ పరిశ్రమలో తయారయ్యే టెట్రాక్లోరైడ్ ఉత్పత్తికి భారత ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి పొందిన వ్యవసాయ రసాయనాలు తయారీదారులకు మాత్రమే సరఫరా చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# రైతుల మోసకారి చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో అప్పులు చేసి సేద్యాలకు సిద్ధం అవుతున్నా కూటమి ప్రభుత్వం ఇంతవరకు రైతుభరోసా ప్రకటించకపోవడం దారుణమన్నారు. దీంతో సామాన్య రైతులు పెట్టుబడులకు ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఎన్నికల ముందు మోసకారి చంద్రబాబునాయుడు ఎన్నో హామీలిచ్చి రైతులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేసి ఓట్లు వేయించుకున్నాడని ఇప్పుడు ఏమీ లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో ప్రతిఒక్క రైతును ఆదుకుంటామని ప్రగల్బాలు పలికి హామీలిచ్చి నేటికి ఏడాది కావస్తున్నా రైతుల ఊసే ఎత్తకపోవడం, అన్నదాత సుఖీభవ పథకం గురించి మాట్లాడకపోవడం ఒక కారణమైతే గత ఏడాది రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు టిడిపి ప్రభుత్వంపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల జీవితాలు కలకలలాడుతుండేవని అలాంటి రాజన్న రాజ్యం తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రైతు భరోసా ప్రతి ఏడాది తూ.చ తప్పకుండ రైతుల ఖతాల్లో జమయ్యేదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేవాడని ఈ సందర్బంగా గుర్తు చేశారు. రైతులను ఆదుకునేందుకు వైసిపి ప్రభుత్వంలో రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రత్యేక విపత్తు, ధర స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా అన్నదాతలకు ఎలాంటి భరోసా కల్పించకపోవడం అన్నదాతలకు వెన్నుపోటేనని ఆయన విమర్శించారు.

## మంత్రి ఫరూక్ ను కలిసిన ఆళ్లగడ్డ మండల టిడిపి కన్వీనర్



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి, నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్‌ని ఆళ్లగడ్డ టిడిపి పార్టీ మండల కన్వీనర్, బాచేపల్లి గ్రామానికి చెందిన శీలం హరికుమార్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లి మరియు ఓబుళంపల్లి ముస్లిం మైనారిటీ ప్రజల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించవలసిందిగా కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం హరి కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఫరూక్ కు శాలువా కప్పి సన్మానించారు.

## ఉక్కుపాదం మోపిన ఎక్సైజ్ అధికారులు

- కోళ్ల బావాపురంలో బెల్లం ఊట ధ్వంసం - ఎక్సైజ్ ఎస్ఐ భాష్యం శ్రీనివాసులు




**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నందికొట్కూరు నియోజవర్గ పరిధిలోని వివిధ మండల ,గ్రామీణ ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు సుడిగాలి పర్యటన చేస్తూ తమదైన శైలిలో అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతూ దాడులతో దడ పుట్టిస్తున్నారు. మంగళవారం నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ ఎస్.ఆర్ నాయక్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కోళ్ల బావాపురం గ్రామ శివారైన అటవీ ప్రాంతంలో దాదాపు 700 లీటర్ల నాటుసారా తయారీకి సిద్ధం చేసిన బెల్లము ఊట ధ్వంసం చేశారు. కోళ్ల బావాపురం గ్రామానికి చెందిన ఎరుకల సుధాకర్(34) అనే వ్యక్తి మీద కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ ఎస్ఐ భాష్యం శ్రీనివాసులు తెలిపారు.ఈ దాడులలో హెడ్ కానిస్టేబుళ్ళు శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుళ్లు శివన్న, మధుప్రసాద్, రమిజాబీ తదితరులు పాల్గొన్నారు.

# 22న కురువ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



మాట్లాడుతున్న కురువ సంఘం నాయకులు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా పది, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు కర్నూలు జిల్లా కురువ సంఘం అధ్యక్షులు పత్తికొండ శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, ప్రధాన కార్యదర్శి ఎం.కె. రంగస్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీలీలమ్, ప్రధాన కార్యదర్శి కె అనితలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ పది, ఇంటర్ ద్వితీయ సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ఈ నెల 5వ తేదీలోపు పంపిన ప్రతిఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు ఎంపి బస్తిపాడు నాగరాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికేట్లు, నగదును అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం పెద్దపాడు రోడ్డులో ఉన్న శ్రీ భీరప్ప స్వామి దేవాలయ ప్రాంగణం నందు ఈ నెల 22న 10గంటలకు జరుగుతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు. పాల సుంకన్న, పెద్దపాడు ధనుంజయ, ఉరుకుంద, వెంకటేశ్వర్లు, నాగన్న, తవుడు శ్రీనివాసులు, తిరుపాల్, బాలరాజు, పెద్దపాడు పుల్లన్న, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, కొత్తపల్లి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వైద్య సేవలకు గ్రహణం

- సమయపాలన లేని సిబ్బంది, ఏఎన్ఎమ్‌లకు చివాట్లు పెట్టిన ఎంపిడిఓ
- సమస్యలు తెలిసిన పట్టించుకోని జిల్లా వైద్యాధికారి



మూత బడిన సింగవరం విలేజ్ హెల్త్ క్లినిక్



కడమలకాల్వలో సమయపాలన లేని ఎఎన్ఎమ్

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్** కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ల సమ్మెతో గ్రామాలలో వైద్య సేవలకు గ్రహణం పట్టింది. గతంలో ఉదయం 9 గంటల నుండి అందే వైద్య సేవలు నేడు సిహెచ్ఓ ల సమ్మెళనతో గ్రామీణ వైద్య సేవలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రజలకు వైద్య సేవలు అరాకొరగా అందుతున్నాయని గ్రామీణ వైద్య సేవలు సరిగ్గా ఉండడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సిహెచ్ఓ ల సమ్మెతో విలేజ్ హెల్త్ క్లినిక్లలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందజేయాలని జిల్లా ఉన్నతాధికారులు ఆశ వర్కర్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినప్పటికీ వైద్య సేవలు అందజేయడంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. ఉదయం 10:30 దాటినా కూడా గ్రామాలలో ఏఎన్ఎంలు విలేజ్ హెల్త్ క్లినిక్ లలో కనబడడం లేదని విమర్శనలు వెలివెత్తుతున్నాయి. వైద్య సేవలను నిర్లక్ష్యంపై బండి ఆత్మకూరు మండల ఎంపీడీవో దస్తగిరి మంగళవారం విచారణ చేపట్టారు. మండల వ్యాప్తంగా 6 గ్రామాలలో ఏఎన్ఎంలు ఆ సమయపాలన పాటించడం లేదని గ్రహించి వారికి మంగళవారం సాయంత్రం చివాట్లు పెట్టారు. సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని చరవాణి ద్వారా సంబంధిత ఏఎన్ఎం లకు సూచించినట్లు ఎంపీడీవో దస్తగిరి తెలిపారు. వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని పర్యవేక్షించాల్సిన జిల్లా వైద్యాధికారి మౌనం వహించడంతో గ్రామాలలో వైద్య సేవలు సరైన సమయానికి అందడం లేదని విమర్శలు వినబడుతున్నాయి. బండి ఆత్మకూరు మండలం వ్యాప్తంగా విలేజ్ హెల్త్ క్లినిక్లలో సమయపాలన పాటించడం లేదని జిల్లా వైద్యాధికారికి పలు దఫాలుగా సమస్యలు తెలియజేసినప్పటికీ చర్యలు లేకపోవడంతో ప్రస్తుతం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వైద్య సేవలు అందక వృద్ధులు గర్భవతులు చిన్నపిల్లలు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కూటమి సర్కార్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని నిరుద్యోగులను కూటమి సర్కార్ నిలువునా మోసం చేసిందని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్రనాయుడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిఎస్‌సి పేరుతో 24వేలకు పైగా ఖాళీలు ఉంటే 16వేల పోస్టులు భర్తీ చేసి మిగతా పోస్టులకు మొండి చెయ్యి చూపిందన్నారు. 2014-19లో నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి ఇస్తామని ఎంతో ఆర్భాటంగా ప్రకటించిందని అయితే వారి పార్టీలోని రాజకీయ నిరుద్యోగులకు మాత్రమే బృతి కల్పించి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండ చంద్రబాబు మోసం చేయడం వల్లే నేడు ప్రజలు, నిరుద్యోగుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. భవిష్యత్తులో యూత్ కాంగ్రెస్ అన్ని వర్గాలకు అండగా ఉంటూ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ జిల్లా చైర్మన్ ఎస్‌సి బజారన్న, ఓబిసి జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్, అశోక్, రాజు, మహేష్, వంశీ, నంద పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేంద్రనాయుడు

# ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి



వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మండల కార్యదర్శి సామేల్ డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రాన్ని అందజేశారు. నిరుపేదలైన పేదవారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వారు కోరారు. పేదలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామేశ్వరయ్య, దస్తగిరి, హుస్సేన్ బాషా, గురుమూర్తి, పెద్ద నరసింహులు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండోరోజు ప్రశాంతంగా ఇంటర్ సప్లిమెంటరీ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో ఇంటర్మిడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. మొదటి సంవత్సరం 9,561మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 9,242మంది హాజరయ్యారు. 319మంది గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 810మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 764మంది హాజరయ్యారు. 46మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో 52కేంద్రాల్లో జరిగిన పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని ఆర్ఐఓ గురువయ్య శెట్టి తెలిపారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

## - ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. నెరవాడ గ్రామానికి చెందిన పుసులూరు వెంకటరమణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మంగళవారం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5లక్షల ప్రమాద భీమా చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ల సహకారంతో కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5లక్షల భీమా చెక్కును అందచేసినట్లు తెలిపారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చిన పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు జాఫర్, ఐ టిడిపి నాయకులు తిమ్మప్ప, మహమ్మద్ దల్లి, కాంతా మోహన్‌రెడ్డి, గంగాధర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లెలో కొనసాగుతున్న శ్రీ చెన్నకేశవస్వామి వార్షికోత్సవ పూజలు



వేదమంత్రాలతో పూజలు చేయిస్తున్న సుదీంద్రాచార్యులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం నంద్యాల కొత్తపల్లెలో సోమవారం నుంచి ప్రారంభమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవంతో పాటు విగ్రహ ప్రతిష్ట, పాత చెన్నకేశవ దేవాలయం జీర్ణోద్ధరణ గ్రామం ముఖద్వారం వద్ద అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు గ్రామంలోని అందరి సహకారంతో జరుగుతున్న కార్యక్రమంలో ఏపి మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సుదీంద్రాచార్యులు, ప్రసన్నకుమార్, సోమశేఖర్‌శర్మ మిత్ర బృందంతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి చైతన్యక్షేత్రం వ్యవస్థాపకులు ప్రమోద చైతన్యస్వామి, మాతాజీ అన్నపూర్ణమ్మ, కోటిలింగ మహాశైవ క్షేత్ర పీఠాధిపతులు, భారత ధర్మదేవతా రుషిరత్న బిరుదాంకితులు బ్రహ్మచారి శివస్వామిలు హాజరయ్యారు. 108 కలశాలతో విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమాలకు డాక్టర్ రామకృష్ణారెడ్డి, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, మలికిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు హాజరయ్యారు.

# బొలేరో ట్రాలీ వాహనాన్ని ఢీకొన్న కారు.. ఇద్దరికి గాయాలు..



ప్రమాదానికి గురైన కారు,బొలెరోట్రాలీ వాహనం



**ఆలూరు,మేజర్ న్యూస్:** ఆలూరు మండలంలోని హులేబీడు గ్రామ సమీపంలో ఎస్ఆర్‌కె కంపెనీ వద్ద కందుల లోడుతో వస్తున్న బొలెరో ట్రాలీ వాహ ణాన్ని కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలు అయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ సందర్బంగా మంగళవారం హులేబీడు వద్ద ఆదోని నుండి వస్తున్న కారు తనముందు వెళ్తున్న బియ్యం లారీని దాటించబోయి ఎదురుగా వస్తున్న కందుల బొలెరోవాహనం ను ఢీకొట్టగా కారు డ్రైవర్‌కు చేయి విరిగిందని బొలెరో డ్రైవర్ చిలుక ప్రతాప్‌కు చెవిలో రక్తం కారినట్లు తెలిపారు.మిగతా వారికి స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని ఎస్సై షేక్ మహబూబ్ భాష తెలిపారు.

సూర్య www.suryaa.com



# విద్యుత్ లైన్లను సరిచేసిన విద్యుత్ అధికారులు

**పెద్ద వంగలిలో నరసయ్య**
**పొలంలో విద్యుత్ లైన్లను**
**సరి చేసిన అధికారులు**
**మేజర్ న్యూస్‌కు స్పందన**


సూర్య www.suryaa.
సోమవారం 12 మే 2025

చెయ్యి తడపకపోతే
పనులు కావా..?

- విద్యుత్ అధికారి, సిబ్బంది నిర్లక్ష్యం..రైతుకు ప్రాణ సంకటం..
- పక్కకు ఒరిగిన స్తంభాలు, క్రిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు..
- తన స్వంత ఖర్చుతో పనిచేయాలని కోరిన పలకని వైనం..
- చెయ్యి తడిపితే కాని కుదరదంటున్న విద్యుత్ అధికారి, సిబ్బంది..
- దినదినగండం, నూరేళ్ళ ఆయుష్షుగా వ్యవసాయ పనులు..

చాగలమర్రి, మేజర్ న్యూస్ : మండలంలోని ... యి. ఇదీలా ఉంటే పొలంలో ట్రాక్టరుతో

**చెయ్యి తడపకపోతే పనులు కావా..? అనే శీర్షిక ఫోటో**


**రైతు నరసయ్యతో మాట్లాడుతున్న విద్యుత్ ఏఈ రమణయ్య**


**పొలంలో విద్యుత్తు లైనులను సరిచేసిన విద్యుత్ స్తంభం**

**చాగలమర్రి మేజర్ న్యూస్ :**
చాగలమర్రి మం డలం పెద్దవంగలి గ్రామం పొలిమేర లోని 76 సర్వే నంబర్ రైతు నరసయ్య కు చెం దిన పొలంలో విద్యుత్ పనులు పునరుద్ధ రించాలంటే చెయ్యి తడపకపోతే పనులు కావా అనే శీర్షికకు స్పందించి మంగళవా రం విద్యుత్ స్తంభాలకు భూమికి క్రిందికి వేలాడుతున్న వైర్లను విద్యుత్ అధికారి రమణయ్య సిబ్బందితో సరి చేశారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ అధికారి రమణయ్య మాట్లాడుతూ రైతు నరసయ్య పొలంలో ఉన్న స్తంభాలకు విద్యుత్ వైర్లు క్రిందికి ఉండడం వాస్తవమేనని సిబ్బంది కొరత వల్ల పనిని చేయలేకపోయామని తెలిపారు. నరసయ్య వద్ద ఎలాంటి ముడు పులు తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. రైతు పొలంలో విద్యుత్ స్తంభాలు ఉండడం వాటిని తొలగించాలంటే రైతు మాత్రమే భరించాలని రైతు నర్సయ్యకు పలుమార్లు చూచినది ఇవ్వడం జరిగింది అన్నారు. విద్యుత్ స్తంభాలను తొలగించాలంటే రైతు ప్రభుత్వానికి చలానా చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యుత్ లైన్లను సరి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**– కమీషనర్ యస్ రవీంద్రబాబు**



**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు నగరపాలక కమీషనర్ యస్ రవీంద్ర బాబు అన్నారు. మంగళ వారం ఆయన అశోక్ నగర్, ఆనంద్ థియేటర్ సమీపంలోని శ్రీ బసవ సర్కిల్, గడియారం ఆసుపత్రి, అమీర్ హైదర్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. అలాగే హంద్రీ నదిలో జరుగుతున్న ముళ్ల పొదల తొలగింపు పనులను కమీషనర్ పరిశీలించారు. ఆనంద్ థియేటర్ సమీపంలో కిసాన్ ఘాట్ వెళ్లు మార్గాన కూడలి ఏర్పాటుకు, గడియారం ఆసుపత్రి ఆధునీకరణ పనులను చేపట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. అక్కడే జరుగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే అమీర్ హైదర నగర్ కాలనీలో రహదారుల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలన్నారు. రాజ్‌విహార్ సమీపంలో హంద్రీనదిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కమీషనర్ సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, పారిశుద్ధ్య తనిఖీదారులు వలి, మునిస్వామి, లోకేష్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుంది..



**ఆలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని అందుకు నిదర్శనం ఇటీవల జరిగిన సంఘటనలే కారణమని ఆలూరు వైసిసి ఎంఎల్ఏ విరుపాక్షి అన్నారు.మంగళవారం ఆలూరు మండలం అరికెర గ్రామంలో మండల కోకన్వీన ర్ వీరేష్ ఆద్వర్యంలో నిర్వహించిన శ్రీ కోలాపురం అవ్వ,మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాలలో వారు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు.రాష్ట్రంలో ప్రజలకు సంక్షమ పథకాలు అందడం లేదని వారు వాపోయారు. వైసిపి నాయకులు జడ్పిటిసి దొరబాబు,నాగప్ప, మల్లికార్జున,భాస్కర్, నాగేంద్ర,బాబు, వెంకటేష్,వరుణ్‌లు పాల్గొన్నారు.

# పేదలకు దాహార్తి తీర్చడం గొప్పవరం



**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో జీవించే ప్రజలు, వేసవి కాలంలో దాహార్తి తీర్చడం గొప్ప వరమని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పాలూరి శేఖరయ్య శెట్టి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈరోజు మజ్జిగ పంపిణీ చేసిన దాత పాలూరి వీరశేఖర్, పాలూరి పద్మావతి జన్మదినం సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆర్యవైశ్యులు మజ్జిగ సేవించడం వలన వేసవికాలంలో ఉపశమనం పొందడానికి ఉపయోగపడు తుం దన్నారు. ఈ చలివేంద్రం పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మల్లికార్జున, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, తొగలగల్లు సర్పంచు ఆంజనేయ, తదితరులు పాల్గొన్నారు.

# అంచనాల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


**సమావేశమైన అంచనాల కమిటీ సభ్యులు**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ అంజినాల కమిటీ అధ్యక్షులు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం విజయవాడలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ శాసనసభ్యులు, అంచనాల కమిటీ సభ్యులు భూమా అఖిలప్రియ ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2019–22 వరకు మూడు సంవత్సరాల కాలంలో సాంఘిక సంక్షేమ, గిరిజన, మైనారిటీ, సంక్షేమ శాఖల తో పాటు పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో అంచనాల కమిటీ సభ్యులు డాక్టర్ పార్థసారథి, మద్దిపాటి వెంకటరాజు, నిమ్మక జయకృష్ణ, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్, సాంఘిక గిరిజన మైనారిటీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉర్దూ యూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాలు విడుదల


**ఫలితాలు విడుదల చేస్తున్న దృశ్యం**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో గత ఏప్రిల్ నెలలో జరిగిన యూజీ నాల్గవ సెమిస్టర్ బిఏ ఎకనామిక్స్(హానర్స్), బీకామ్(హానర్స్), ఇంటగ్రేటెడ్ ఎం.ఎస్సి జువాలజి, ఆరవ సెమిస్టర్ బీఏ(హెచ్.ఈ.పి), బీకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్, 8వ సెమిస్టర్ ఇంటిగ్రేటెడ్ ఎం.ఎస్సి బాటని, జువాలజీ మరియు 10వ సెమిస్టర్ ఇంటిగ్రేటెడ్ ఎం.ఎస్సి బాటని, జువాలజి పరీక్షల ఫలితాలను మంగళవారం ఇంచార్జ్ వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ పిఎస్ షా వలి ఖాన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి లోకనాథలు విడుదల చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా పొందగలరని తెలిపారు. ఫలితాల విడుదలకు కృషి చేసిన ఎగ్జామినేషన్ విభాగం సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మహబూబ్ బాషా, ఎగ్జామినేషన్ విభాగం సైన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం నబియా సుల్తానా, ఆర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ బి వెంకటప్ప, సిబ్బంది మురళీ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి సిబీయస్ఇ ఫలితాల్లో రిడ్జ్ స్కూల్ ప్రతిభ


**టి కేధర్ రెడ్డి (486)**


**నందినిరెడ్డి (479)**


**టివి తేజోదయ్ (478)**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నేడు ప్రకటించిన సిబియస్ఇ పదవ తరగతి ఫలితాల్లో రిడ్జ స్కూల్ విద్యార్థులు అద్బుతమైన ప్రతిభను సాధించారని పాఠశాల సిఇఓ జి గోపినాథ్ తెలియజేశారు. మొత్తం 111మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 90 శాతం పైన 30మంది విద్యార్థులు, 80శాతం పైన 63 మంది విద్యార్థులు, 70 శాతంపైన 84 మంది విద్యార్థులు, 60 శాతం పైన 102 మంది విద్యార్థులు ప్రతిభ సాధించారు. టి కేధార్‌రెడ్డి 486, ఎస్ నందినిరెడ్డి 479, టీవీ తేజోదయ్ 478, వి దాక్ష 475, ఎస్ గౌతం 474, పెరుగు లక్ష్మి గాయత్రి 473 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ అద్భుత ప్రతిభను సాధించిన విద్యార్థులను అందుకు కృషి చేసిన అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల సిఈఓ జి గోపినాథ్, కో సిఈఓ సౌమ్య గోపినాథ్, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ ఎ రాజ్ కమల్, కోఆర్డినేటర్ హరికృష్ణలు అభినందించారు.

# 19 నుంచి పదో తరగతి సప్లిమెంటరీ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 19వ తేదీ నుండి 28వరకు పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్ తెలిపారు. ఉదయం 9.30గంటల నుండి 12.45గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లను సంబంధిత స్కూల్ వారి హెచ్‌ఎం లాగిన్ ద్వారా కాని ప్రభుత్వ వెబ్‌సైట్ నుండి కానీ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. అంతేకాక వాట్సప్, మన మిత్ర ద్వారా అభ్యర్థులు 9552300009అనే నెంబర్‌కు హాయ్ అని సందేశం పంపితే విద్యార్థుల సేవలు ఎంచుకోవడం ద్వారా తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ పొందవచ్చని తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిఈఓ పేర్కొన్నారు.

సూర్య



# క్రమశిక్షణతో కూడిన సాధన అవసరం

## – రాష్ట్ర స్థాయి ఉషు పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపి టీజీ వెంకటేష్



పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్



టీజీ వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన సాధన చేస్తేనే తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం నగరంలోని బి క్యాంపులో ఉన్న శ్రీ లక్ష్మి టీజీ వెంకటేష్ కళ్యాణ మండపంలో జిల్లా ఉషు సంఘం అధ్యక్షుడు డాక్టర్ శంకర్ శర్మ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి 10వ సబ్ జూనియర్ , 11వ జూనియర్, సీనియర్ పోటీలను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆది విష్ణు, నరసింహరావు, జిల్లా ఒలంపిక్ సంఘం సిఈఓ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉషు లాంటి మార్షల్ ఆర్ట్సను నేర్చుకుంటే ఆపద సమయాల్లో తమని తాము కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించేందుకు ఈ క్రీడా దోహదపడుతుందన్నారు. క్రీడాకారుల సంక్షేమం కోసం టీజీవి సంస్థలు ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహాభావాన్ని అలవర్చుకొని గెలుపోటములను సమానంగా స్వీకరించి పోటీలలో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆది విష్ణు, నరసింహరావులు మాట్లాడుతూ 11జిల్లాల నుంచి 250మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం శుభపరిణామమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పోటీల నిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర ఉషు సంఘం ఉపాధ్యక్షులు సుందర్రావు, సంయుక్త కార్యదర్శి శివ కుమార్, ఎన్ఎస్ శిక్షకుడు సాయి మోహన్, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, జిల్లా స్కేటింగ్ సంఘం సిఈఓ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు అనంతపురం వాస్తవ్యులు హనుమంత రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం రూ.1,00,000/-ల విరాళాన్ని ఆలయ డెవెలప్‌మెంట్ కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అధికారులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# అతివేగం ప్రాణానికి చేటు



వాహనాల తనిఖీ చేస్తున్న సిఐ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** అతివేగం ప్రాణానికి చేటు అని ఆత్మకూరు సిఐ సురేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన వెలుగోడు పట్టణంలోని బస్టాండు, వేల్పనూరు, అబ్దుల్లాపురం రహదారిలో వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్, తదితర పత్రాలను పరిశీలించారు. ధృవపత్రాలు సరిగ్గా లేని 12 వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి వాహనానికి ఇన్స్యూరెన్స్ చేయించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని తెలిపారు. అలాగే పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించరాదని తెలిపారు. ఈ తనిఖీలో ఏఎస్సై హుస్సేన్, హెడ్ కానిస్టేబుల్ లుసుధాకర్, మద్దిలేటి నాయక్, కృష్ణా, హోంగార్డ్ రాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పొలం పంచాయతీకి వస్తే పోలీసులు దాడి

## – మా పొలం మాకు ఇప్పించాలని బాధితుల వేడుకోలు



మాట్లాడుతున్న బాధితురాలు వెంకటేశ్వరమ్మ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఉలిందకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో తమ పొలం పంచాయతీ కోసం కర్నూలు తాలుక రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వస్తే పోలీసులు దాడి చేశారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని బాధితులు వెంకటేశ్వరమ్మ కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. మంగళవారం ఉలిందకొండ గ్రామానికి చెందిన వెంకటేశ్వరమ్మ, భర్త నాగన్న, కుమారులు సంజీవ్, అశోక్, విష్ణులు తాలుక రూరల్ పోలీస్ స్టేషన్‌కు పంచాయతీకి వస్తే అక్కడున్న సిఐ చంద్రబాబునాయుడు, సిబ్బంది తమపై దాడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఉలిందకొండలో ఉన్న తమ 12ఎకరాల84సెంట్ల పొలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి కెజె రెడ్డి ఆక్రమించాడని దీనిపైన ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీస్ అధికారులు స్పందించకపోగా మంగళవారం మీ పంచాయతీ పరిష్కరిస్తామని స్టేషన్‌కు పిలిపించి తనపై తన కుమారులపై పోలీసులు దాడి చేయడం జరిగిందని వాపోయారు. కెజె రెడ్డి నుండి తమ పొలాన్ని తమకు ఇప్పించకుండ తమపై పోలీసులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. తమకు న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# రేషన్ బియ్యం ప్రజలకు సక్రమంగా అందించాలి



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయు నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** రేషన్ బియ్యం గ్రామంలో సక్రమంగా అందడం లేదని కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలంలో డిప్యూటీ తహశీల్దార్ గుండాల నాయక్‌కు కెవిపిఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా అందేలా చూడాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పన్న, వెంకటేష్, కృష్ణమూర్తి, మారుతి, పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



సిఎం సహాయ నిధి చెక్కులు అందచేస్తున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మంగళవారం లబ్ధిదారులకు అందచేశారు. సుమారు రూ.25,77,920ల చెక్కులను అందచేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం సహాయ నిధి నుండి లబ్దిదారులకు చెక్కులు మంజూరు కావడంతో లబ్దిదారులకు చెక్కులు అంద చేసినట్లు తెలిపారు. సిఎం సహాయ నిధి చెక్కులతో బాధితుల కష్టాలు కొంతమేర తొలగు తున్నాయన్నారు. సిఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు సిఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే గౌరు చరితలకు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మిప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అయ్యపురెడ్డి నగర్‌లో శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు బుధవారం ఆలయ ద్వితీ య వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం అభివృద్ధి కమిటి సభ్యులు బల్లాని వెంకట సత్యనారాయణ తెలిపారు. ఆలయం నిర్మించి సంవత్సరం పూర్తి అయిందన్నారు. ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 6:30 గోపూజ, విశ్వక్సేన ఆరాధాన, పుణ్యాహవాచనం, నవ కళశ స్థాపన, 10 గంటలకు మూలమంత్ర హోమం, సుదర్శన నారసింహ హోమం, 12 గంటలకు పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, సా..5 గంటలకు స్వామి వారి కళ్యాణం.

# మహిళలు నైపుణ్య శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణ సెంటర్‌ను సందర్శిస్తున్న డిఆర్‌డిఏ పిడి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మహిళలకు అందిస్తున్న బ్యూటీషియన్ మగ్గం వర్క్ నైపుణ్య శిక్షణలను క్రమ శిక్షణతో నేర్చుకుని సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ పిడి వైపి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని మండల మహిలా సమాఖ్య ఆద్వర్యంలో మహిళా సంఘాలలోని మహిళలకు బ్యూటీషియన్ మగ్గం వర్క్ మీద ఇస్తున్న శిక్షణ సెంటర్స్‌ను సందర్శించారు. అనంతరం ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య గౌరవ సలహాదారులు విజయ భారతి, డిపిఎం నర్సమ్మ, ఏపిఎంసిసిలు, విఓఏలు తదితరులున్నారు.

సూర్య www.suryaa.com

బుధవారం | 14 మే 2025

## ఉపాధి కూలీలకు అందని వేతనాలు.. ఇబ్బందుల్లో కూలీలు

**తుగ్గలి, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గత మూడు నెలలనుండి వేతనాలు అందకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఉపాధి పనులు చేసి మూడు నెలలు కావస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మాత్రం ఇంతవరకు కూలీలకు వేతనాలు ఇవ్వకపోవడంతో కూలీలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఫలితం లేకపోవడంతో ఇక సూధూర ప్రాంతాలకే వలసలు వెళ్లడం మంచిదని కూలీలు అంటున్నారు. ప్రభుత్వం మాత్రం ఒక పక్క కూలీలు వలసలు వెళ్ళకండి తమ గ్రామంలోని ఉపాధి పనులు చేసుకోండి అని ఒక ప్రక్క చెపుతున్నప్పటికీ వేతనాల మాత్రము నెలల తరబడి పనులు చేసిన వేతనాల మాత్రం అందటం లేదని కూలీలు వాపోతున్నారు. రోజు ఉపాధి పనులు చేసిన వేతనాలు పడకపోతే మా పరిస్థితి ఏమని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని కూలీలు కోరుతున్నారు.

## సబ్సిడీ రుణాలకు ధరఖాస్తు చేసుకోండి

**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మైనార్టీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం ఈ నెల 25 వరకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కృష్ణగిరి ఎంపిడిఓ జి. మోహన్ కుమార్ మంగళవారం తెలిపారు. వీటిలో 50 శాతం సబ్సిడీ కాగా మిగిలిన 50 శాతం బ్యాంక్ రుణంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్లాబ్ 1 కింద రూ.2 లక్షలు, స్లాబ్ 2 కింద రూ. 2.50 లక్షలు, స్లాబ్ 3 కింద రూ. 4 లక్షలు సబ్సిడీ రుణాలు పొందేందుకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నమని ఆయన తెలిపారు. వెల్దుర్తి యూనియన్ బ్యాంక్ ద్వారా స్లాబ్ 1 కింద 2 యూనిట్ల్, స్లాబ్ 2 కింద 1 యూనిట్, స్లాబ్ 3 కింద 1 యూనిట్. చిట్యాల ఎపిజిబి బ్యాంక్ ద్వార స్లాబ్ 1 కింద 2 యూనిట్ల్, స్లాబ్ 2 కింద 1 యూనిట్, స్లాబ్ 3 కింద 1 యూనిట్. డోన్ ఎపిజిబి బ్యాంక్ ద్వార స్లాబ్ 1 కింద 2 యూనిట్ల్, స్లాబ్ 2 కింద 1 యూనిట్, స్లాబ్ 3 కింద 1 యూనిట్ లు మంజూరైయాన్నారు. కృష్ణగిరి ఎపిజిబి బ్యాంక్ ద్వార స్లాబ్ 1 కింద 2 యూనిట్ల్, స్లాబ్ 2 కింద 1 యూనిట్. వెల్దుర్తి ఎస్‌బిఐ బ్యాంక్ ద్వార స్లాబ్ 1 కింద 2 యూనిట్ల, స్లాబ్ 2 కింద 1 యూనిట్ ఉంటాయని ఎంపిడిఓ జి. మోహన్ కుమార్ వెల్లడించారు.

## ప్లాస్టిక్ వాడుతున్న షాపులకు జరిమాన



ప్లాస్టిక్ వాడుతున్న షాపుకు జరిమాన విధిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిషేదంలో భాగంగా డిప్యూటీ ఎంపిడిఒ సతీష్ కుమార్ రెడ్డి బస్టాండు సమీపంలోని గోల్డెన్ బేకరి మరియు స్వీట్ షాపు వారు ప్లాస్టిక్ కవర్ల ద్వార వ్యాపారం నిర్వహిస్తుండగా వారికి 5వేల రూపాయలు జరిమాన విధించి గ్రామ పంచాయితీ నిధులకు జమ చేయడం జరిగింది. అదే విధంగా పట్టణంలో వ్యాపారులందరూ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే తప్పకుండా జరిమాన విధిస్తామని గ్రామ పంచాయితీ ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలంలో మంగళవారం ఈదురుగాలు, ఉరుములు,మెరుపులతో కూడిన ఆకాల వర్షం కురిసింది.పెద్దగా ఉరుములు,మెరుపులు శబ్ధం రావడంతో ప్రజలు భయబ్రాంతికి గురైయ్యారు. మండల పరధిలోని పెద్దగోనేహల్ గ్రామంలో చెట్టుపై పిడుగు పడడంతో చెట్టు విరిగి పడింది.చెట్టు పక్కన ఆ సమయంలోఎవ్వరు లేరని ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదని గ్రామ సర్పంచ్ కొత్తింటి వెంకటరెడ్డి తెలిపారు.మండలంలో ఎండవేడికి ఉష్ణోగ్రత పెరిగిపోవడంతో కురిసిన వర్షానికి కాస్త చల్లబడింది.ప్రజలు ఉపశమనం పోందారు. వీధులలో వర్షపునీరు నిలబడ్డాయి.కుంలా తలపించాయి.ప్రజలు ఇబ్బందులకు గురైయ్యారు.



పెద్దగోనేహాల్ గ్రామంలో పిడుగుపాటుకు విరిగి పడిన చెట్టు

## జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

**చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది.. డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్‌సంఘం ఆధ్వర్యంలో, జిల్లా చదరంగం సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో మంగళవారం సంజీవ నగర్‌లో ఉన్న రామకృష్ణ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 11సంవత్సరాల లోపు బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా ఎన్.ఆర్.జి .చెస్ అకాడమీ గౌరవాధ్యక్షులు రాజేష్, క్రీడాభారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు.




డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుముడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని, దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసంజరుగుతుందన్నారు. నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని, తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.డాక్టర్ రవికృష్ణ, రాజేష్ చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు లాంచనంగా ప్రారంభించారు. నంద్యాల జిల్లాచెస్ సంఘంకార్యదర్శి రామ సుబ్బారెడ్డి, క్రీడాభారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్‌రాజేష్,ఆర్బిటర్‌సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణచక్రవర్తి, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్బైడ్ వాడకాన్ని తగ్గించి.. సహజ పద్ధతులలోనే పండ్లను మాగించి అమ్మాలి..

**జిల్లా ఆహార భద్రత శాఖ అధికారుల సూచన**



**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** కార్బైడ్ రసాయనం వాడి పండ్లను మాగించి వినియోగదారులకు అమ్మితే పండ్ల దుకాణాల వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారి వెంకటరాముడు హెచ్చరించారు. ఆళ్లగడ్డ లోని ఎం ఏ ఎస్ ఫ్రూట్స్ గోదాము ఆవరణలో మంగళవారం పండ్ల వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్బైడ్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై రైతులు, వ్యాపారస్తులకు ఆయన అవగాహన కల్పించారు. కార్బైడ్ రసాయనం వాడకాన్ని 2013 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఇది దుష్ప్రభావాలు కలిగి ఉండడం వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. కార్బైడ్, ఇథోపిన్ లను వాడి పండ్లను మాగించరాదని అధికారులు సూచించారు. సహజ సిద్ధంగా పండ్లను మాగించేందుకు వరిగడ్డిలో ఉంచడం, చీకటి గదిలో ఉంచి మాగించుకోవడం వంటి పద్ధతులు కూడా ఉన్నాయని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటరాముడు తెలిపారు. ఈ సందర్భంగా రసాయనాలు వాడకం వల్ల కలిగే అనర్థాలను గురించి వ్యాపారస్తులకు అధికారులు అవగాహన కల్పించారు.ఆహార భద్రతా శాఖ అధికారి కాసిం వలి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, తమ శాఖ కమిషనర్ ఆదేశాలమేరకుఇక్కడకు రావడం జరిగిందని వ్యాపారస్తులు ఆహార భద్రతా శాఖ రూపొందించిన నియమ నిబంధనలకు లోబడి పండ్లను సహజ సిద్ధంగా మగ్గించి అమాల్సి ఉంటుందని నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వారిపై కేసులు వ్రాసి కోర్టులో హాజరు పరిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. ఉద్యానవన శాఖ అధికారి శేషాద్రి మాట్లాడుతూ పండ్ల తోటల రైతులు రసాయనిక ఎరువులను ఉపయోగించి మామిడి తోటలను సాగు చేస్తే కొన్ని సంవత్సరాలలోనే భూమి సారవంతం దెబ్బతిని కాపు వచ్చే అవకాశాన్ని కోల్పోతారని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదని లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకున్నందుకు 50 శాతం సబ్సిడీని కల్పిస్తున్నదని, పండ్లను సహజ సిద్ధంగా మాగించి అమ్మేందుకు కూడా ఎన్నో రకాల పథకాలు నామాలు చేస్తున్నదని వీటన్నింటిని రైతులు వ్యాపారులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ శానిటరీ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ బాలస్వామి, మార్కెటింగ్ శాఖ సూపర్వైజర్, ఎం.ఏ.ఎస్ గౌడన్ యజమాని షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుంకులమ్మ పరమేశ్వరీని దర్శించుకున్న మాండ్ర

**- పరమేశ్వరీ ఆశీస్సులు ప్రజలకు ఉండాలి**

**- పగిడ్యాల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి**

**పగిడ్యాల, మేజర్ న్యూస్ :** శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మ ఆశీస్సులు రానున్న నైరుతి దృశ్యా వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండి నందికొట్కూరు నియోజవర్గ ప్రజల ను చల్లగా చూడాలని నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,పగిడ్యాల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి కోరుకున్నట్లు తెలిపారు. మంగళ వారం మండల పరిధిలోని సంకిరేణి పల్లె గ్రామంలో శ్రీ సుంకులమ్మ పరమేశ్వరి అమ్మవా రి మూడో సంవత్సర ప్రతిష్ట కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పూల మాల వేసి అమ్మవారికి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, ఎల్లయ్య, శ్రీనివాసులు, మూర్తుజావాలి, విజయ్ కుమార్, శాతన్ బాబు, హనుమంతు, ఎల్లస్వామి, లక్ష్మన్న, నరసింహ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## హోరాహోరీగా కబడ్డీ పోటీలు

**విభాగంలో మొదటి బహుమతి గోనెగండ్ల జట్టు**

**రన్నర్‌గా నిలిచిన వడ్డేమాన్ జట్టు**

**ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయికబడ్డీ పోటీలు**

**ఫోటో రైట్ అప్. బహుమతులను ప్రదానం చేసిన కాతా రమేష్ రెడ్డి, మంజుల రెడ్డి**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాతా రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను సోమవారం ముగిసాయి.మూడ్రోజులుగా జరిగిన కబడ్డీ టోర్నమెంటు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. జిల్లా లోని పలు గ్రామాల కు చెందిన క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని సత్తా చాటారు. డే అండ్ నైట్ ఫ్లడ్ లైట్ల వెలుతురులో రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను తిలకించేందుకు చుట్టుపక్కల ప్రజలు, క్రీడాకారులు పెద్దఎత్తున తరలివచ్చారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయం వారుభోజనం, వసతి కల్పించారు. సోమవారం సెమీఫైనల్,ఫైనల్ రసవత్తరంగా సాగాయి. ఫైనల్ లో తలపడిన జట్లు గోనెగండ్ల వడ్డమాను తలబడగా గోనెగండ్ల జట్టు విజయం సాధించింది. అనంతరం క్రీడాకారులకు కాతారమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం చేశారు మొదటి విజేతకు 30000 స్పాన్సర్ గాబోరెల్లి సత్యం రెడ్డి బహుమతినితూ వ్వా రామనాగేశ్వర్‌రెడ్డి,గోనెగండ్లజట్టుకు రెండవ బహుమతి బుస్వా గౌడ్ మబుల్ భాష వడ్డేమాన్ జట్టుకు 20000 మూడవ బహుమతి డాలుస్వాములు శకునాల జట్టుకు 10000 అందజేయగా నాలుగోబహుమతి నెహ్రూనగర్ జట్టుకు స్పాన్సర్ జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి తాలూకా ఇంచార్జ్ ఆర్ఎంపి వైద్యుడు ఎం ఎం భాష 5000 అందజేశారు అనంతరం బెస్ట్ రైడర్ బెస్ట్ డిపెండెర్ కు శ్రీమతి మంజుల 4000 రూపాయలు మరియు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి ఈ కబడి పోటీలకు ప్రత్యేకఆకర్షణీయంగా నిలుచడంతో మంజుల కాతా రమేష్ రెడ్డి 2000 రూపాయలు అందజేశారు ఈ పోటీలను ప్రతి ఏడాది శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాలసందర్భంగా నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందని వచ్చేయడాది మహిళల కబడ్డీ కూడా నిర్వహిస్తామని కాతా రామచంద్ర రెడ్డి అన్నారు అనంతరం క్రీడాకారులనుదేశించి ఖాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని ప్రతి ఒక్క క్రీడాకారుడు ఆటను స్పోర్టివ్ గా తీసుకోవాలని ఎలాంటి గొడవలకు తావు లేకుండా మా గ్రామంలో ఆగినందుకు క్రీడాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ శెట్టి, టిడిపి సీనియర్ నాయకుడు కడుమూరు సుధాకర్ రెడ్డి, ఇద్రుస్ తువ్వ రామ నాగేశ్వర్ రెడ్డి గంగిరెడ్డి గారి శ్రీనాథ్ రెడ్డి యరబం ప్రమోద్ రెడ్డి ఐ టీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ భాషా డీలర్ లక్ష్మీనారాయణ, కబడి సీనియర్ క్రీడాకారుడు మల్లికార్జుపీ ఈ టీ లు రమణ ఏసప్ నాగరాజు మరియు క్రీడాకారులు గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించారు.





# పుల్లగుమ్మి అంగన్వాడీ కేంద్రంలో కిశోర వికాసం



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వెల్దుర్తి ప్రాజెక్టు రామళ్లకోట సెక్టార్‌లోని పుల్లగుమ్మి అంగన్వాడీ కేంద్రాలలో కిషోర వికాసంలో భాగంగా మంగళవారం బాలల హక్కులు, రక్షణచట్టం అనేసబ్జెక్టును,సిడిపిఓలుక్,సూపర్వైజర్‌శ్రీదేవి,జయభారతి, ఎమ్మెస్కే వెంకటేశ్వరమ్మ, ఏఎన్ఎం,పార్వతి,ఆశాకార్యకర్తలు పాల్గొని, కిశోర బాలికలకు, అవగాహన ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను రూపు మాపాలంటే, బాల బాలికలంతా, పనులకు వెళ్లకుండా చదువుకోవాలని, చదువు ద్వారా సంస్కారము,సమాజంలో జరుగుతున్నటువంటి, వివిధ రకాల విషయాలు, తెలుస్తాయని, మనం వాటిలో మంచిని గ్రహించి చెడును విస్మరించాలని, తెలియజేశారు. చట్టాల గురించి, ఇప్పటినుండి కిషోర్ బాలికలకు,తెలియాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. ఆడపిల్లలు ఆపదలో ఉన్నప్పుడు, 1098కు కాల్ చేసి, ఆపద నుండి బయటపడడానికి, ఈ నంబర్ పనిచేస్తుందని, దిశా చట్టం కూడా, ఈశ్వర బాలికలకు ఉపయోగపడుతుందని, దిశా చట్టానికి సంబంధించిన యాప్‌ను, ప్రతి కిషోర్ బాలిక వారిమొబైల్స్ లో, యాప్ను ఎక్కించుకోవాలని తెలియజేశారు, సమ్మర్ లో ఈశ్వర బాలికలకు, ఈ క్యాంపు ద్వారా, ఈ టైం టేబుల్ పట్టిక లో ఉన్నటువంటి, పలు అంశాలను, విడతల వారీగా, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, షెడ్యూలు కేంద్రం ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా వెల్దుర్తి ప్రాజెక్టులోని, అన్ని గ్రామాలలో, షెడ్యూల్ ప్రకారం సమావేశాలు నిర్వహిస్తున్నామని సిడిపిఓ,సూపర్వైజర్లు తెలియజేశారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు, సులోచన, ఆదిలక్ష్మి, శిరీష, గ్రామంలోని కిషోర బాలికలు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం కార్యక్రమంలో బాలల హక్కులు, ఫోక్సో చట్టంపై అవగహన

**దొర్నిపాడు,మేజర్ న్యూస్ :** మండలకేంద్రమైన దొర్నిపాడు అంగన్వాడీ సెంటర్ నందు ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ప్రభాకరమ్మా ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం లోభాగంగా కిషోర బాలికలకు మంగళవారం బాలల హక్కులు, రక్షణ, ఫోక్సో చట్టం పై అవగాహనా కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల సంరక్షణ కోసం ఫోక్సో చట్టం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మైనర్ బాలికలను ఎవరైనా వేదిస్తే వెంటనే తల్లి తండ్రులకు



సమాచారం చెర వేయాలని సూచించారు . చట్ట ప్రకారం 18ఏళ్ల లోపు బాలల మను గడవారిసంరక్షణ, భాగస్వామ్యం, అభివృద్ధి, సార్వాత్రిక హక్కులను ఆకాంక్షిస్తూ వారు వివరించారు అలాగే బాలలపై దుర్భాషలు అఘాత్యాలకి నిర్లక్ష్యం నిరోధించడానికి చర్యలు ఉంటాయన్నారు బాలల హక్కులలో భాగంగా వారికీ పూర్తి ప్రయోజనాలు చేకూరెందుకు గాను చట్టం చేసారన్నారు. బాలల హక్కుల సంరక్షణకు చట్టభద్దత కల్పించడం ఉల్లాంఘించే వారిపై అధికార యంత్రాంగం చర్యలు చీసుకోవడం వంటివి ఈ చట్ట కర్తవ్యంలో భాగమన్నారు . ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ప్రభకారమ్మ, అంగన్వాడీ టీచర్స్ వెంకటసుబ్బమ్మ, మంజుల, లక్ష్మీదేవి, రమాదేవి, మాదవి, తులసి, దానమ్మ, ఉదయలక్ష్మి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# పేరుకే మండల సమావేశం... అంతా ఉత్తుత్తే..!

- తూతూ మంత్రంగా సాగిన సర్వసభ్య సమావేశం
- పొదుపులో లోను వస్తే మామూలు ఇవ్వాల్సిందేనా..?
- సమావేశాన్ని గంటన్నర లోపే ముగించిన అధికారులు
- ప్రజా ప్రతినిధులను చులకనగా చూస్తున్న అధికారులు




మాట్లాడుతున్న నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాలంకారి మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సాదాసీదాగా సమావేశాన్ని నిర్వహిస్తూ గంటన్నరలోపే సమావేశాన్ని ముగించడంతో ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులుఅవాక్కై పేరుకే సమావేశం అంతా ఉత్తుత్తే అంటూ చర్చించుకోవడంగమనార్హం.మండల పరిధిలోనిగ్రామాల సర్పంచులు మరియు ఎంపీటీసీలు గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకు రావాల్సిన ప్రజా ప్రతినిధులు ఒక్కరు లేక ఇద్దరూ గళం విప్పారు. ముందుగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికలను చదివి వివరించారు. పొదుపు సంఘాల లోని గ్రూపు సభ్యులకు లోను వస్తే బ్యాంకు మిత్ర విబికెలకు మామూళ్లు ఇవ్వాల్సిందేనా అంటూ పొదుపు సంఘాల సభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఇలాంటివి మళ్లీ జరగకూడదని వెలుగు ఏపీఎం శ్రీనివాసులుకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పి యం సూర్యగర్ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ రాముల్ నాయక్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ పీఎం సూర్యగర్ పథకంపై నందికొట్కూరు మండల పరిధిలో 20 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని వీటిపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారని ఆయా గ్రామాల కార్యదర్శులను సమన్వయం చేసుకొని గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. శాతనకోట గ్రామానికి చెందిన సర్పంచ్ జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ రైస్ కార్డ్ దారులకు బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఏది ఏమైనా ప్రజా ప్రతినిధుల పదవీకాలం ఎనిమిది నెలల్లో ముగియడంతో వారిని అధికారులు చులకనగా చూస్తున్నారని ఓ ప్రజా ప్రతినిధి వాపోయినట్లు తెలుస్తోంది . ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, సీడీపీఓ కోటేశ్వరి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, వెలుగు ఏపిఎం శ్రీనివాసులు , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ మరియు అక్రెడిటేషన్ పై ఐదు రోజుల ఫ్యాకల్టీ శిక్షణా కార్యక్రమం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాలలోని ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం "అవుట్ కంబేస్డ్ ఎడ్యుకేషన్ అండ్ అక్రెడిటేషన్ అనే అంశంపై ఐదు రోజుల అంతర్గత ఫ్యాకల్టీ శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సిఎస్ఈ మరియు సిఎస్ఈ (ఏఐ) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈశిక్షణా శిబిరానికి ప్రముఖ వక్తగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జె ఎన్ టి యు హెచ్) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నాచుపల్లి ( యు సి ఈ జె ), జగిత్యాల జిల్లా, తెలంగాణ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగ సీనియర్ ప్రొపెసర్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విశ్వనాధన్ రాజు హాజరై అవుట్ కంబేస్డ్ ఎడ్యుకేషన్ అక్రెడిటేషన్ ప్రాముఖ్యతపై విశ్లేషణాత్మకంగా విలువైన సమాచారాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. దినేష్ రెడ్డి, సి ఓ ఈ బి.సూర్య ప్రకాశ్‌రెడ్డి,డీన్ ఆఫ్ అకడమిక్స్ మరియు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వై. హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలోని అన్ని విభాగాల బోధనాసిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అవుట్ కం బేస్డ్ ద్వారా విద్యార్థులమెరుగైన అభ్యాస ఫలితాలు, బోధనా విధానాల్లో నాణ్యత, మరియు అక్రెడిటేషన్ సాధనకు అవసరమైన అంశాలపై ప్రాముఖ్యతనిచ్చారు.



# మైనారిటీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్2025-26 సంవత్సరానికి సంబంధించి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చాగలమర్రి మండలం నకు 36 యూనిట్లు మంజూరైనాయని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. సందర్భంగా మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంజూరైన రుణాలు ఏ పీ ఓ బి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారాఈనెల25వ తేదీ లోపల దరఖాస్తు చేసుకొని దరఖాస్తు చేసుకొని ఫారాలన్నింటినీ ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించవలసినది.స్లాబ్ -1ఒక లక్ష లోపు 20 యూనిట్లు స్లాబ్-2 ఒక లక్ష నుండి 3 లక్షల లోపు 12 యూనిట్లు స్లాబ్ -3 మూడు లక్షల నుండి ఐదు లక్షలు 04 యూనిట్లు మంజూరైనవి పైయూనిట్లు క్రింద తెలిపిన బ్యాంకులవారీగా మంజూరైనవి.యూనియన్ బ్యాంక్ ఆళ్లగడ్డ -13 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చాగలమర్రి-11 ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చాగలమర్రి-12 కేటాయించడం జరిగిందన్నారు. కావున వాటికి సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షుడిగా బివి భాస్కర్ యాదవ్



భాస్కర్ యాదవ్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా సంఘం అధ్యక్షులు బివి భాస్కర్ యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసయాదవ్ నియమించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులుగా నియమితులైన భాస్కర్ యాదవ్ మంగళవారం మాట్లాడుతూ ఆ మీద నమ్మకం ఉంచి ఆళ్లగడ్డ తాలూకా నియమించినందుకు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు యాదవ కుటుంబాలకు అందేలా చొరవ తీసుకుంటారని ఆయన తెలిపారు. తన నియమాకానికి సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# విద్యుత్ సరఫరాను అదనంగా కేటాయించండి

- ఎలక్ట్రికల్ డీఈని కోరిన శాతనకోట సర్పంచ్ - ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి
- 18 నుంచి 20 వరకు సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో 15వతేదీ నుంచి 20వ తేదీ వరకు సుంకులమ్మ విగ్రహా ప్రతిష్ట సందర్భంగా విద్యుత్ సరఫరా అదనంగా కేటాయించాలని మంగళవారం గ్రామ సర్పంచ్ ఏ. జనార్ధన్ గౌడ్ ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసులు మరియు ఏఈ రాములు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈనెల 18 ,19, 20తేదీలలోసుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుందని అందులో భాగంగానే గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని 12 గంటలవిద్యుత్‌తో పాటు అడిషనల్ లోడ్ మరియు అదనంగా నాలుగు గంటలకు కేటాయించాలని అన్నారు. విద్యుత్ విషయంలో సమస్య తలెత్తకుండా ముగ్గురు లైన్ మెన్ లను కేటాయించాలని తెలిపారు. అంతేగాక సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టకు వచ్చే భక్తాదులకు, ప్రయాణికులు మరియు ప్రజలకు సౌకర్యార్థం ఆర్టీసీ డిపో నుండి బస్సు నడపాలని డిపో మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## 104 ద్వారా ఉచిత వైద్య సేవలు..వైద్యాధికారి డాక్టర్.కార్తీక్

**తుగ్గలి,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మంగళవారం మారెళ్ల గ్రామంలో 104 ఉచిత వైద్య మెడికల్ క్యాంప్ ద్వారా తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 104వైద్యాధికారి డాక్టర్.కార్తీక్ ప్రజలకు ఉచిత వైద్యం అందించారు.రోగులకు పలురకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ మేరకు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు వేసవి తాపం ఎక్కువగా ఉండటం వల్ల,చిన్నపిల్లలు, వృద్ధులు వడగాలులకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాజేంద్ర,శ్రీ దేవి, ఆశా కార్యకర్తలు మనోజ,సుశీల తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిలో ఫారంఫాండ్ పనులు తప్పకుండా చేయించుకోవాలి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రతిసన్న, చిన్నకారు రైతులందరు ఉపాధి పథకం కింద ఫారంఫాండ్ వంటి పనులు తప్పకుండా చేయించుకోవాలనిజిల్లా ఉపాధి పథకం సంచాలకలు వెంకట రమణ య్య. అన్నారు. మంగళవారం పెద్ద కడుబూరు మండల పరిదిలోని హనుమాపురం గ్రామంలో మూడు వర్క్ సైట్లను రెండుఫారంపాండ్ ను. అలాగే ఒక డిసిల్టింగ్ ఆఫ్ కెనాల్ పనులు అయన పరిశీలించారు. ఈసందర్భంగా అయన ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడతు ఫారంఫాండ్ పనులను ప్రతిఒక్క చిన్న సన్నకారు రైతులందరూ చేపించుకోవాలని. అధేవిధంగా హార్టికల్చర్ ద్వారా రైతులు లబ్ది పోందాలని కూలీలు కు సూచించడం జరిగిందని తెలిపారు. అలాగే ఈయన వెంట పథకం సంచాలకలు వెంకట రమణయ్య. సహాయ సంచాలకులు లోకేశ్వర్. ప్లాంటేషన్ మేజర్ నందకిశోర్ ఎపిఓ చంద్రశేఖర్ ఇసి ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# భూసేకరణ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

### – కలెక్టర్ పి రంజిత్ బాషా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** భూ సేకరణ కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో భూ సేకరణ కేసుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్‌లకు సంబంధించి మండలాల వారిగా భూ సేకరణ కేసుల గురించి సమీక్షించారు. ఏ మండలంలో ఎన్ని భూ సేకరణ సమస్యలు ఉన్నాయి, ఎంత డబ్బు చెల్లించాల్సి ఉంది, అందుకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు సంబంధించిన కోర్టు కేసులపై వెంటనే స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిహారం చెల్లింపుకు సంబంధించి అవసరమైన నిధుల కేటాయింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని, ఈ అంశంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్‌కి సూచించారు. భూ సేకరణ కేసులకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని సంబంధిత ఆర్డీఓలకు పంపించాలని కలెక్టర్ భూ సేకరణ సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెసి డా.బి నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్డీఓలు సందీప్ కుమార్, భరత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు వెంకటేశ్వర్లు, అనురాధ, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అంకాలమ్మకు బోనాలు





సుంకులమ్మకు పూజలు చేస్తున్న మహిళలు



**మహానంది, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వెలిసిన శ్రీ అంకాల పరమేశ్వరీ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. మంగళవారం అమ్మవారి ఆలయానికి గ్రామ ప్రజలు ఊరేగింపుగా బోనాలను తీసుకొచ్చారు. అమ్మవారి ఆలయ 12వ వార్షికోత్సవ పూజల సందర్భంగా అర్చకులు రఘుకుమార్ శర్మ ఆధ్వర్యంలో రెండు రోజులుగా విశేష పూజలను నిర్వహించారు. ఉదయం అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించగా సాయంకాలం అమ్మవారి గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకారాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారి వార్షికోత్సవ పూజల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**సుంకులమ్మకు విశేష పూజలు :** తిమ్మాపురం గ్రామ పొలిమేరలో వెలిసిన సుంకులా పరమేశ్వరీ అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. ప్రజలు గండా దీపాన్ని మోస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించారు. విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకారాలు చేశారు.

# సిబిఎస్ఈ పది ఫలితాలలో ఎస్‌డిఆర్ విద్యార్థుల విజయభేరి



CHARANA SREE
489/500



CHANDRAKALA
481/500



KEERTHANA
477/500



ANANYA
472/500

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:**మంగళవారం వెల్లడించినసిబిఎస్ఈ10వ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలను సాధించినట్లు ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్ విద్యాసంస్థల అధినేత శనివారపు కొండారెడ్డి తెలిపారు. ఈఫలితాలలో తమ విద్యార్థిని చరణ శ్రీ 489/500 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచినట్టు కొండారెడ్డి తెలిపారు. వీరితో పాటు తమ విద్యార్థులు ఇతర చంద్రకళ 481/500, కీర్తన 477/500, అనన్య 472/500, నార్జార్జున 471/500, కె.అమూల్య 463/500, ఘనా శ్యామ్ 463/500, మనోజ్ 462/500, కార్తికేయ 458/500, పవన్‌కుమార్ రెడ్డి 454/500, సుశంత్ రెడ్డి451/500, భారత్ 450/500,నాగార్జున రెడ్డి 449/500 వెంకట సాయి రోహిత్ 448/500, శ్రీనాథ్ రెడ్డి 440/500 కుమార్ రెడ్డి 448/500, భువనేశ్వర్ రెడ్డి 448/500, లహిత్య 447/500, కెవిన్ 447/500, గురు అలేక్య 446/500 టి.పి.ధర్మ తేజ 446/500 మార్కులు సాధించారని,సబ్జెక్టుల వారిగా గణితంలో 6 మంది విద్యార్థు లు, సైన్స్ లో 6 మంది విద్యార్థులు, సోషల్ సైన్స్‌లో 3 విద్యార్థులు, తెలుగులో 7 మంది విద్యార్థులు. ఇంగ్లీష్‌లో ఒకరు చొప్పున వందకు వంద మార్కులు సాధించారని తమ విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత ఫలితంగా ఈ అద్భుత విజయాలు సొంతం చేసుకు న్నట్టు ఎస్ డిఆర్ వరల్డ్ స్కూల్ విద్యాసంస్థల అధినేత కొం డారెడ్డి తెలిపారు.

# డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే రూ.10వేలు

### – ఓపెన్ డ్రింక్‌లో పట్టుబడితే రూ.1000 లు



పట్టుబడిన మద్యం ప్రియులు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మద్యం సేవించి వాహనం నడిపితే రూ. 10వేలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే రూ. 1000లు జరిమానా. ఇదేమిటని ప్రశ్నిస్తే ప్రశ్నిస్తున్న మద్యం ప్రియులు. 'భరత్ అనే నేను' సినిమాలో మాదిరిగా మద్యంప్రియులపై కర్నూలు జిల్లా పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రతిరోజు సాయంకాలం అయ్యిందంటే చాలు ప్రతి స్టేషన్ పరిధిలో పోలీసులు రోడ్లపై నిలబడి తనిఖీలు, దాడులు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని 5మందిని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో కనీసం ముగ్గురిని పట్టుకుని వారిని కోర్టుకు హాజరు పరిచి జరిమానాలు విధిస్తున్నారు. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం అని తాగేందుకు ఇష్టపడని మద్యం ప్రియులు పక్కరాష్ట్రం తెలంగాణకు వెళ్లి తాగి వస్తూ ఎంతోమంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి మద్యం దొరుకుతుందని ఎంతో ఆశపడ్డ మద్యం ప్రియులకు మంచి మద్యం కథ దేవుడెరుగు కానీ మద్యం తాగి పట్టుబడితే జరిమానా కట్టాల్సిందే లేకపోతే వాహనాలు సీజ్ చేయడంతో పాటు జైలు శిక్ష కూడా పడిప సంఘటనలు కోకొల్లలు. గత ప్రభుత్వంలో మద్యం సేవించాలంటే కరెంటు షాక్ తగిలేదని అయితే ప్రస్తుత ప్రభుత్వంలో జరిమానాలు కట్టలేక విసిగిపోతున్నామని ఒకవేళ జరిమానా కట్టకపోతే జైలుకు పంపుతున్నారని మద్యం ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. ఇదే విషయాన్ని పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన మద్యం ప్రియులు పోలీసులను ప్రశ్నించడమే కాకుండ గొడవలు జరుగుతున్న సంఘటనలు కూడా అధికమవుతున్నట్లు సమాచారం. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల రక్షణ కోసమే ఈ దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా సోమ,మంగళవారాల్లో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 14మందికి, త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నలుగురుకి రూ. 10వేలు చొప్పున, త్రీ టౌన్ పరిధిలో ఓపెన్ డ్రింక్‌లో నలుగురికి రూ. 1000లు చొప్పున జెఎఫ్‌సిఎం కోర్టు మేజిస్ట్రేట్ జరిమానా విధించారు. మొత్తం రెండు స్టేషన్ల పరిధిలోనే రూ. 1లక్ష84వేలు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

# పిడుగు పడి గొర్రెల కాపరి మృతి

**ఆదోని రూరల్,మేజర్ న్యూస్ :** ఆదోని మండలం చిన్నహరివాణం పంట పొలాల్లో గొర్రెలు మేపుతున్న గొర్రెల కాపరి ములుగుందం గోవిందు(30) పిడుగుపాటుతో మృత్యువాత పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన వెంకటేష్, ఆంజినమ్మల పెద్ద కుమారుడు గోవిందు కూలీ పనిచేస్తూ, గొర్రెలు మేపుతూ, కుటుంబాన్ని పోషిస్తున్నాడు. 10 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన రంగవేణితో గోవిందుకు వివాహమైంది. గొర్రెలు మేపే క్రమంలో రెండు నెలల క్రితం ఆదోని మండలం నాగనాథనహళ్ళి పంట పొలాల్లో తనకున్న 200 గొర్రెలు, మేకలను మేపుతూ ఉన్నాడు. మంగళవారం కూడ తన గొర్రెలను చిన్నహరివాణం పంట పొలాల్లో మేపుతుండగా, మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. ఈ క్రమంలో గోవిందు ఓ చెట్టు కింద నిల్చోన్నాడు. పిడుగు పడడంతో గోవిందు అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు, రెవిన్యూ అధికారులకు సమాచారం అందించి మృతదేహాన్ని ఆదోని ఏరియాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న భార్య, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన గోవిందును చూసి రోధించారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్న ఇస్వీ ఎస్.ఐ నాయక్ తెలిపారు. పిడుగుపాటుతో మృతి చెందిన గోవిందు వివరాలను పై స్థాయి అధికారులకు సమాచారం అందించినట్లు తహశీల్దార్ శివరాముడు తెలిపారు.



కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు



మృతి చెందిన గోవిందు